వార్త



గన్నవరం విమానాశ్రయం వద్ద రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు స్వాగతం పలుకుతున్న కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

# గ్రామ స్వరాజ్యం దిశగా పాలన

≫ కోట్లు వ్యయం చేసినట్లు వివరించారు. మహాత్మాగాంధీజీ ఆశించిన గ్రామ స్వరాజ్యం అమలు చేసే దిశలో పాలనా సంస్కరణలు తెచ్చామన్నారు. గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా పాలన ఇంటి వద్దకు తెచ్చామన్నారు. వైద్య, విద్య, అంతర్జాల వ్యవస్థ, ఏ నూతనంశమైన అడుగులు వ్యవధిలో ఉండే విధంగా పల్లెల్లో అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు. పౌరసేవల్లో అనేక మార్పులు తెచ్చామన్నారు. గ్రామీణ స్థాయిలో ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ అమలు చేస్తున్నామన్నారు. ప్రతి మండలానికి రెండు పీహెచ్‌సీలు తీసుకుని వచ్చామన్నారు. తమ ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, బీసీ వర్గాలకు పాలన, ఆర్థిక స్వాలంబన, సామాజిక రంగాల్లో అండగా నిలుస్తున్నామన్నారు. సీఎం జగన్ చెప్పిన సమాచారం పట్ల రాష్ట్రపతి ద్రౌపది ముర్మూ సంతోషాన్ని వ్యక్తం చేసారు. మరింత ప్రగతి సాధించే దిశలో అడుగులు వేసారు. రాష్ట్రపతి ద్రౌపదిని సన్మానించే సందర్భంలో సీఎం జగన్ మాట్లాడుతూ గిరిజన మహిళ రాష్ట్రపతి పదవిని చేపట్టడం గొప్ప విషయం అన్నారు. సామాజికవేత్తగా, ప్రజాస్వామ్యవాదిగా, గొప్ప మహిళగా రాష్ట్రపతి ఆదర్శనీయులన్నారు. దేశ చరిత్రలో ఆమె ఎప్పటికి నిలిచిపోతారన్నారు. కష్టాలను కుడా చిరునవ్వుతో ఎదుర్కొన్న ముర్మూ జీవితం అందరికి ఆదర్శనీయమన్నారు. తన గ్రామంల డిగ్రీ వరకు చదువుకున్న తొలి మహిళగా ఆమె నిలిచారన్నారు. విద్యుత్తు రెవెన్యూశాఖలో చిన్న ఉద్యోగినిగా జీవితాన్ని ప్రారంభించి, అంచలంచెలుగా వృద్ధి చెందారన్నారు. 2000లో రాయ్‌పూర్ నుంచి ఎంఎల్ఏ గెలిచి, ఒడిషా రాష్ట్ర మంత్రివర్గంలో పనిచేసారన్నారు. 2015లో జార్ఖండ్ గవర్నర్‌గా బాధ్యతలు చేపట్టి, అనంతర పరిణామాల్లో రాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టారన్నారు. ముర్ము ఎదిగిన తీరు ప్రతి మహిళకు ఆదర్శనీయమన్నారు. మహిళా సాధికారితకు ఆమె ఒక ప్రతిబింబ ం అన్నారు. రాష్ట్రపతి పదవికి ముర్ము వన్నె తీసుకునిరావడం అపూర్వమన్నారు. మన రాష్ట్రానికి రాష్ట్రపతి హోదాలో తొలిసారి వచ్చిన ద్రౌపదిని సన్మానించుకోవడం గర్వకారణమన్నారు. రాజ్యాంగపరంగా నిర్దేశించిన అర్హతలు ఉన్న ఏ వ్యక్తి అయినా కుడా ఈ దేశంలో ఎంతటి స్థానానికైనా చేరుకోగలరన్నదానికి ద్రౌపది ముర్ము ఒక ఉదాహరణ అన్నారు. ఆమె తమ రాష్ట్రానికి రావడం సంతోషంగా ఉందన్నారు.

Date: 05/12/2022, Edition: Andhra pradesh (Andhra pradesh Main), Page: 2
Source : https://epaper.vaartha.com/

ఈనాడు
epaper.eenadu.net
విజయవాడ 5-12-2022 సోమవారం సిటి సంపుటి 49 . సంచిక 115
THE LARGE
Vijayawada, Visakhapatnam, Hyderabad, Tirupati, Ananthapuramu, Karimnagar, Rajamahendravaram, Su




విజయవాడలో జరిగిన పౌరసన్మానం కార్యక్రమంలో రాష్ట్రపతికి జ్ఞాపిక అందజేస్తున్న సీఎం జగన్, వేదికపై హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్ర, గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

**మరో పాతికేళ్లలో**

# విశ్వగురువుగా భారత్

## విశాఖ నౌకాదళ దినోత్సవంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము

ఈనాడు, విశాఖపట్నం: దేశ ప్రజల్లో మహత్తర శక్తి ఉందని, స్వాతంత్ర్య శతాబ్ది ఉత్సవాల నాటికి విశ్వగురువుగా భారత్ మారుతుందని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పేర్కొన్నారు. ఆదివారం విశాఖలోని సాగరతీరంలో నిర్వహించిన నౌకాదళ దినోత్సవానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నౌకాదళ సిబ్బంది ప్రదర్శించిన విన్యాసాలను తిలకించిన అనంతరం ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. 1971 యుద్ధంలో భారత్ సాధించిన విజయానికి చిహ్నంగా నౌకాదళ దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నామన్నారు. ఉజ్వల భవిష్యత్తును సాకారం చేసుకునే దిశగా అమృతకాలంలోకి ప్రవేశించిన ప్రస్తుత తరుణంలో దేశాన్ని ప్రగతిపథంలో నడిపించడానికి మనందరం పునరంకితం కావాలన్నారు. (మిగతా 2లో)

## దేశ భాషలందు తెలుగు లెస్స

- కొనియాడిన రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము
- జై ఆంధ్రప్రదేశ్ అన్న ప్రథమ పౌరురాలు
- రాష్ట్రపతి హోదాలో తొలిసారి రాష్ట్రానికి
- పౌర సన్మానం చేసిన ప్రభుత్వం
- ఏపీ వ్యాపారానికి అనుకూలం: గవర్నర్
- మహిళా సాధికారతకు ముర్ము ప్రతిబింబం: సీఎం జగన్

2లో

epaper.eenadu.net



నౌకాదళ ప్రగతిపై పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, మంత్రి రజిని, స్పీకర్ సీతారాం, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, గవర్నర్ విశ్వభూషణ్, నౌకాదళాధిపతి హరికుమార్, కేంద్ర రక్షణశాఖ సహాయమంత్రి అజయ్‌భట్, మంత్రి అమర్‌నాథ్ తదితరులు



విన్యాసాలను వీక్షించేందుకు సాగర తీరానికి తరలివచ్చిన ప్రజలు

# మరో పాతికేళ్లలో విశ్వగురువుగా భారత్

(మొదటి పేజీ తరువాయి)

దేశాభివృద్ధిలో కీలకపాత్ర పోషించే సముద్రాలను పరిరక్షించే బాధ్యతను భారత నౌకాదళం సమర్థంగా నిర్వహిస్తోందని ప్రశంసించారు.

## అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం

కేంద్రం ఆంధ్రప్రదేశ్‌లో చేపట్టిన పలు ప్రాజెక్టుల శంకుస్థాపన, ప్రారంభోత్సవాలను వేదిక పై నుంచే రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము వర్చువల్‌గా నిర్వహించారు. 'డిఫెన్స్ ఎలక్ట్రానిక్స్ అండ్ రీసెర్చ్ ల్యాబరేటరీ' కర్నూలులో స్థాపించిన 'నేషనల్ ఓపెన్ ఎయిర్ రేంజ్' దేశానికి గొప్ప ఆస్తి అని కొనియాడారు. ముదిగుబ్బ- పుట్టపర్తి రహదారి విస్తరణకు శంకుస్థాపన చేశారు. రాయచోటి నుంచి అంగళ్లు వరకు నిర్మించిన జాతీయ రహదారి, కర్నూలులో నాలుగు వరుసల రహదారి పైవంతెన, ఆరు వరుసల గ్రేడ్ సపరేటర్ (పైవంతెన), బుట్టాయగూడెం, చింతూరు, రాజవొమ్మంగి, గుమ్మలక్ష్మీపురంలలో నిర్మించిన నాలుగు ఏకలవ్య పాఠశాలలను రాష్ట్రపతి ప్రారంభించారు. నౌకాదళాధిపతి అడ్మిరల్ ఆర్.హరికుమార్ మాట్లాడుతూ 1971 యుద్ధ సమయంలో తూర్పు నౌకాదళం కీలకపాత్ర పోషించిందని, విశాఖ అప్పుడు కేంద్ర స్థానంగా మారిందన్నారు.

నౌకాదళ దినోత్సవాల్లో భాగంగా నౌకాదళ వీరుల విన్యాసాలకు వీక్షకులు మంత్రముగ్ధులయ్యారు. హాక్, మిగ్-29కే యుద్ధవిమానాలు వాయువేగంతో గిరగిరా తిరుగుతూ చేసిన విన్యాసాలు ఆకట్టుకున్నాయి. 8వేల అడుగుల ఎత్తులో ఎగురుతున్న ఏఎల్‌హెచ్ హెలికాప్టర్ నుంచి మెరైన్ కమాండోలు పారాచూట్ల సాయంతో వేదిక దగ్గర దిగి 'ఎ డికేడ్ ఆఫ్ ట్రాన్స్‌ఫర్మేషన్- సిగ్నలింగ్ పవర్ ఆఫ్ పార్ట్‌నర్‌షిప్స్' అనే పుస్తకాన్ని రాష్ట్రపతికి అందించగా ఆమె ఆవిష్కరించారు. నౌకాదళ నూతన గీతం 'కాల్ ఆఫ్ ది బ్లూ వాటర్స్'ను ప్రముఖ గాయకుడు శంకర్‌మహదేవన్ పాడి అలరించారు. గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్, కేంద్ర పర్యాటక శాఖ మంత్రి కిషన్‌రెడ్డి, రక్షణశాఖ సహాయమంత్రి అజయ్‌భట్, అసెంబ్లీ స్పీకర్ తమ్మినేని సీతారాం, రాష్ట్ర మంత్రులు అమర్‌నాథ్, రజిని, బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పి.వి.సింధు తదితరులు పాల్గొన్నారు.

Date : 05/12/2022 EditionName : ANDHRA PRADESH PageNo :

సాక్షి




రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మును సత్కరిస్తున్న ఏపీ సీఎం వైఎస్ జగన్. చిత్రంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

# దేశ ప్రగతికి ఏపీ దిక్సూచి

## శాస్త్ర సాంకేతిక రంగాల అభివృద్ధిలో కీలక పాత్ర.. రాష్ట్రపతి ప్రశంసలు

### ఆధునిక సమాచార విప్లవంలో ముందు వరుసలో ఏపీ ప్రజలు

### కీలకమైన అభివృద్ధి రంగాల్లో ముందడుగు: గవర్నర్ విశ్వభూషణ్

### మహిళలందరికీ రాష్ట్రపతి స్ఫూర్తి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్

### విజయవాడలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు ఘనంగా పౌర సన్మానం

**సాక్షి, అమరావతి:** దేశాభివృద్ధికి ఆంధ్రప్రదేశ్ చోదక శక్తిగా నిలుస్తోందని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము అన్నారు. మహిళా సాధికారత సాధన, దేశ ప్రగతిలో ఏపీ ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమైందని చెప్పారు. రాష్ట్రపతిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ద్రౌపదీ ముర్ము తొలిసారిగా ఏపీలో ఆదివారం పర్యటించారు. 2 రోజుల పర్యటన కోసం వచ్చిన రాష్ట్రపతికి రాష్ట్ర ప్రభుత్వం విజయవాడలో పౌర సన్మానం చేసింది. విజయవాడ శివారులోని పోరంకిలో ఓ ప్రైవేటు కన్వెన్షన్ సెంటర్‌లో ఘనంగా నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర ప్రజల తరపున ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మును ఘనంగా సన్మానించారు. గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ప్రశాంత్ కుమార్ మిశ్రా కూడా రాష్ట్రపతిని సత్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి మాట్లాడుతూ తిరుమల–తిరుపతి నుంచి

మిగతా 3వ పేజీలో ▶





ఆదివారం గన్నవరం విమానాశ్రయంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు స్వాగతం పలుకుతున్న ఏపీ గవర్నర్ విశ్వభూషణ్, సీఎం జగన్, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి • జగన్‌ను సత్కరిస్తున్న రాష్ట్రపతి • వైఎస్ జగన్, భారతిలకు జ్ఞాపిక అందజేస్తున్న ముర్ము

# దేశ ప్రగతికి ఏపీ దిక్సూచి

▶ మొదటి పేజీ తరువాయి

దేశ ప్రజలను ఆశీర్వదిస్తున్న శ్రీవెంకటేశ్వరుడు కొలువైన ఈ పవిత్ర భూమికి రావడం తన అదృష్టంగా పేర్కొన్నారు. దేశ స్వాతంత్ర్య అమృతోత్సవాల వేళ ఆధునిక ప్రగతి వైపు పయనించేందుకు దేశ శాస్త్ర సాంకేతిక రంగాల అభివృద్ధిలో ఆంధ్రప్రదేశ్ కీలక భూమిక పోషిస్తోందన్నారు. వందేళ్ల క్రితమే మానవాళికి అవసరమైన ఎన్నో ఔషధాలను సృష్టించిన ప్రముఖ శాస్త్రవేత్త యల్లాప్రగడ సుబ్బారావును యువత ఆదర్శంగా తీసుకోవాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సూచించారు. అందుకోసం నూతన జాతీయ విద్యా విధానం–2020లో మన సంస్కృతి, సంప్రదాయాలకు పెద్దపీట వేస్తూనే ఆధునిక ప్రపంచంలో మనకంటూ ప్రత్యేక స్థానాన్ని సాధించేలా కార్యాచరణను రూపొందించారని చెప్పారు. ఆధునిక సమాచార విప్లవంలో ఆంధ్రప్రదేశ్ ప్రజలు ముందు వరుసలో ఉంటూ ప్రపంచ వ్యాప్తంగా దేశ కీర్తి పతాకను ఎగుర వేస్తున్నారని ఆమె కొనియాడారు. శ్రీహరికోటలోని ఇస్రో.. అంతరిక్ష పరిశోధనలో సరికొత్త రికార్డులు సృష్టిస్తోందన్నారు.

### దేశ భాషలందు తెలుగు లెస్స

జీవనాడులైన నదీనదాలను సంరక్షించుకోవాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఉద్బోధించారు. అభివృద్ధిని, మన వారసత్వంతో జోడించే అద్భుతమైన ఘట్టం నాగార్జునసాగర్ నిర్మాణమని ఆమె ప్రశంసించారు. కూచిపూడి నాట్యంతో మన సంస్కృతి, సంప్రదాయాలు, భారతీయ కళాత్మక శక్తిని ఆంధ్రప్రదేశ్.. ప్రపంచానికి చాటడం ద్వారా ఆలంబనగా నిలుస్తోందన్నారు. 'దేశ భాషలందు తెలుగు లెస్స'గా ప్రఖ్యాతిగాంచిన తీయనైన భాషలో కవిత్రయం నన్నయ్య, తిక్కన, ఎర్రన్నలు అద్భుతమైన అభివ్యక్తీకరణ ద్వారా భారతీయ భాషల విశిష్టతను చాటి చెప్పారన్నారు. మహిళలను గౌరవించడంలో ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో నిలుస్తోందని చెప్పారు. ఐదున్నర శతాబ్దాల క్రితమే వెనుకబడిన వర్గాల నుంచి వచ్చిన కవయిత్రి మొల్ల రాసిన మొల్ల రామాయణం భారతీయ సాహిత్య చరిత్రలో ప్రత్యేకంగా నిలిచిపోతుందన్నారు. గురజాడ అప్పారావు 125 ఏళ్ల క్రితమే రాసిన కన్యాశుల్కం నాటకం ఓ సామాజిక సంస్కరణగా ఆమె అభివర్ణించారు. వందేళ్ల క్రితమే దుర్గాబాయి దేశ్‌ముఖ్ ఆంధ్ర మహిళా సభను ఏర్పాటు చేసి మహిళా సాధికారత, సమాజహితం కోసం కృషి చేశారని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ కోడలైన సరోజినీనాయుడు స్వాతంత్ర్య సమరంలో పాల్గొనడంతోపాటు దేశంలో తొలి మహిళా గవర్నర్‌గా నియమితులయ్యారన్నారు. తాను జార్ఖండ్ గవర్నర్‌గా నియమితులైనప్పుడు సరోజినీ నాయుడు అనుసరించిన ఆదర్శాలను పాటించాలని, ధైర్యంగా ప్రజా సేవలో పాలు పంచుకోవాలని నిర్ణయించుకున్నానని తెలిపారు. ఇతరులతో పోలిస్తే ఆంధ్ర మహిళలు చాలా స్వేచ్ఛగా ఉంటారని, భారత రెండో రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆనాడే చెప్పిన విషయాన్ని ఆమె గుర్తు చేసుకున్నారు.

### అభివృద్ధి పథంలో ఏపీ పురోగమించాలి

ఆంధ్రప్రదేశ్ నుంచి రాష్ట్రపతులుగా చేసిన సర్వేపల్లి రాధాకృష్ణన్, వీవీ గిరి, నీలం సంజీవరెడ్డిలు పాటించిన విలువలు తన కర్తవ్య పాలనలో ఎంతో ఉపయుక్తంగా ఉంటాయని రాష్ట్రపతి చెప్పారు. దేశ స్వాతంత్ర్య పోరాటంలో ఆంధ్రప్రదేశ్ ప్రజల భాగస్వామ్యం చిరస్మరణీయమని కొనియాడారు. 27 ఏళ్ల వయసులోనే దేశం కోసం ప్రాణత్యాగం చేసిన అల్లూరి సీతారామరాజు, 25 ఏళ్ల వయసులోనే భరత మాత కోసం ప్రాణాలు అర్పించిన బిర్సాముండా వంటి వారి త్యాగాలను యువత తెలుసుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు స్మారక కేంద్రాన్ని ఏర్పాటు చేస్తుండటం హర్షణీయమన్నారు. స్వాతంత్ర్య అమృతోత్సవాల సమయంలో జాతీయ జెండా రూపశిల్పి పింగళి వెంకయ్యకు నివాళి అర్పించడం మన కర్తవ్యమన్నారు. గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ ఇలాగే అభివృద్ధి పథంలో పురోగమించాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆకాంక్షించారు.

### ప్రగతిపథంలో ఆంధ్రప్రదేశ్: గవర్నర్ విశ్వభూషణ్

వ్యవసాయ, పారిశ్రామిక, సేవా రంగాల్లో గణనీయమైన ప్రగతి సాధిస్తూ ఏపీ అభివృద్ధి పథంలో ముందడుగు వేస్తోందని గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్ పేర్కొన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ మొదటి ర్యాంకు సాధించి, దేశంలో వ్యాపార అనుకూల వాతావరణానికి దిక్సూచిగా నిలిచిందన్నారు. రాష్ట్రపతికి పౌర సన్మాన సభలో గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్ ప్రసంగిస్తూ సమృద్ధికర సహజ వనరులు, నైపుణ్యవంతమైన మానవ వనరులు, దార్శనికమైన నాయకత్వం రాష్ట్రాన్ని పురోగామిపథంలో నిలుపుతున్నాయన్నారు. దేశంలో కీలకమైన అభివృద్ధి రంగాల్లో రాష్ట్రం మరింత ముందుకు సాగుతుందని, మరింత వృద్ధి రేటును సాధించేందుకు సిద్ధంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ప్రశాంత్ కుమార్ మిశ్రా, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారతకు రాష్ట్రపతి ప్రతిబింబం: జగన్

మహిళా సాధికారతకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రతిబింబమని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ఆమె నిష్కళంకమైన రాజకీయ జీవితం, కష్టాలకు ఎదురొడ్డి మరీ అత్యున్నత స్థాయికి ఎదిగిన తీరు ప్రతి మహిళకు ఆదర్శనీయమన్నారు. రాష్ట్రపతి స్ఫూర్తితో ప్రతి మహిళా స్వయం సాధికారత సాధించాలని, సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలని కాంక్షిస్తూ తమ ప్రభుత్వం ఇప్పటికే ఎన్నో కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు. రాష్ట్రపతికి పౌర సన్మాన సభలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాట్లాడుతూ ద్రౌపది ముర్ము జీవితం నుంచి రాష్ట్ర మహిళలు మరింత చైతన్యం పొందాలన్నారు. అందుకు తమ ప్రభుత్వం అందిస్తున్న పథకాలు, కార్యక్రమాలు మహిళల జీవితాల్లో వెలుగులు నింపుతాయని నమ్ముతున్నానన్నారు. ఈ సందర్భంగా సీఎం ఇంకా ఏమన్నారంటే..

### ప్రతి మహిళకూ ఆదర్శం

- ఇవాళ చాలా గొప్ప రోజు. దేశ చరిత్రలోనే తొలిసారిగా ఒక గిరిజన మహిళ భారత రాష్ట్రపతిగా పదవి చేపట్టడం దేశంలో ప్రతి ఒక్కరికి గర్వకారణం.
- రాజ్యాంగం నిర్దేశించిన అర్హతలు ఉన్న ఏ వ్యక్తి అయినా దేశంలో ఎంతటి స్థానానికైనా చేరుకోగలరు అనేందుకు ద్రౌపది ముర్ము గొప్ప ఉదాహరణగా చరిత్రలో నిలిచిపోతారు.
- ద్రౌపది ముర్ము గ్రామంలో డిగ్రీ పట్టా పొందిన తొలి మహిళ కావడం అప్పట్లో ఓ విశేషం. ప్రజా సేవలో చిత్తశుద్ధి, కార్యదీక్ష, నిజాయితీతో ముం

Date: 05/12/2022, Edition: Telangana (Telangana Main), Page: 3
Source : https://epaper.sakshi.com/

ఆంధ్రప్రభ
Estd. 1938
www.prabhanews.com
Journalism first!

# తిరుమల చేరుకున్న రాష్ట్రపతి

## రాత్రికి బస... నేడు శ్రీవారిదర్శనం



**తిరుమల, ప్రభన్యూస్:** రుమల శ్రీవారి దర్శనార్థం భారతరాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆదివారం రాత్రి తిరుమలకు చేరుకున్నారు. తిరుమల చేరుకున్న ఆమెకు పద్మావతి అతిథిగృహాల వద్ద టిటిడి ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి, టిటిడి ఈవో ఏవి. ధర్మారెడ్డి పుష్పగుచ్ఛంతో సాదర స్వాగతం పలుకగా రిసెప్షన్ అధికారులు బసఏర్పాట్లు చేశారు. రాత్రి ఆమె తిరుమలలోనే బసచేసి సోమవారం ఉదయం క్షేత్రసాంప్రదాయం ప్రకారం తిరుమల శ్రీవారిని దర్శించుకోనున్నారు. దర్శనం అనంతరం తిరుపతిలో జరిగే పలు కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. అంతకు ముందు రాష్ట్రపతితో పాటు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, రాష్ట్ర మంత్రి నారాయణ స్వామి, దేవాదాయశాఖ మంత్రి సత్యనారాయణ, దేవాదాయశాఖ, రెవెన్యూశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరి అనిల్‌కుమార్ సింఘాల్, (సిఎస్‌ప్రతినిధి), జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి, తిరుపతి ఎస్పీ పరమేశ్వర్‌రెడ్డి, టిటిడి మాజి పాలకమండలి సభ్యుడు భానుప్రకాష్‌రెడ్డిలు రాష్ట్రపతితో పాటు తిరుమలకు చేరుకున్నారు.

Date: 05/12/2022, Edition: Andhra Pradesh , Page: 2
Source : http://epaperbeta.prabhanews.com/

